కుమ్రం భీం ఆశయ సాధనకు కృషి చేయాలి

తాంసి : నినాదాలు చేస్తున్న ఆదివాసులు

తాంసి, అక్టోబర్ 28 : జల్..జంగిల్.. జమీన్ కోసం పోరాడి అసువులు బాసిన ఆదివాసీ యోధుడు కుమ్రం భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జడ్పీటీసీ తాటిపల్లి రాజు అన్నారు. శనివారం మండలంలోని అంబుగాం గ్రామంలో కుమ్రం భీం వర్ధంతి నిర్వహించారు. భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ తూర్పుబాయి యశ్వంత్, స్వప్నా రత్నప్రకాశ్, మండల పోలీస్ అధికారి శివరాం, నాయకులు సంతోష్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

బోథ్: పట్నాపూర్‌లో భీం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గిరిజనులు

బోథ్‌లో..

బోథ్, అక్టోబర్ 28: బోథ్‌లో ఆదివాసీ గిరిజన యోధుడు కుమ్రం భీం వర్ధంతి నిర్వహించారు. ఆదివాసీ గిరిజనులు భీం విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా సలహాదారుడు పంద్రం శంకర్, మండలాధ్యక్షుడు రాజన్న, కార్యదర్శి దుర్వ విశేశ్వర్‌రావు, పట్నాపూర్ రాయిసెంటర్ సార్‌మేడి ఆడెం భీంరావ్, కోవ భీంరావ్, సోలంకి సత్యనారాయణ, కనక అమృత్‌రావ్, మడావి మనోహర్, మడావి శ్రీనివాస్, సుభాష్, రఫి పాల్గొన్నారు. పిప్పల్‌ధరి, పట్నాపూర్ గ్రామాల్లో వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ భీంరావ్, ఉయిక ఉమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడలో..

ఇచ్చోడ : కుమ్రం భీం విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న ఆదివాసులు

ఇచ్చోడ, అక్టోబర్ 28 : మండల కేంద్రంలోని కుమ్రం భీం చౌరస్తాలో ఆదివాసులు జెండా ఆవిష్కరించారు. కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేడిగూడ సార్‌మేడి శంభు పటేల్, ఏజెన్సీ పర్యవేక్షణ కమిటీ అధ్యక్షుడు ఆత్రం మహేందర్, ఉపాధ్యక్షుడు మురళీకృష్ణ, మడావి భీంరావ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్, దేవ్‌రావ్, సంయుక్త కార్యదర్శి దారుట్ల విఠల్, కోశాధికారి జగపతి, సభ్యులు జంగు, ఆదివాసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



గుడిహత్నూర్: నివాళులర్పిస్తున్న మహిళా కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు

గుడిహత్నూర్, అక్టోబర్ 28 : మండల కేంద్రంలో తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి, కుస్రం నీలాబాయి కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పతాంగే బ్రహ్మానంద్, నేతకాని రాష్ట్ర నాయకురాలు సర్పే సోంబాయి, ఆదివాసీ సంఘాల నాయకులు కుడ్మేత జంగు, జలపతి, రాయిసిడాం జంగు, లక్ష్మణ్, సతీశ్, మారుతి, భీంరావ్ పాల్గొన్నారు.

బోథ్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేరడిగొండ : తేజాపూర్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

బోథ్, అక్టోబర్ 28: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి ఓటర్లను కోరారు. శనివారం బోథ్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అధికారంలోకి వస్తే చేయనున్న పనుల వివరాలు ఓటర్లకు తెలియజేశారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలతో కూడిన కరపత్రాలను అందజేసి అవగాహన కల్పించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రమణాగౌడ్, బీరం రవీందర్, బుచ్చన్న, సోలంకి సత్యనారాయణ, దేవీదాస్, నారాయణ, ఎస్ వెంకటరమణ, రఫీ, వహీద్, గంగాధర్, మహిళలు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: పిప్పిరిలో ఎడ్లబండిపై తిరుగుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గ్రామాల్లో ఎంపీపీ విస్తృత ప్రచారం..

పలు గ్రామాల్లో ఎంపీపీ తుల శ్రీనివాస్ విస్తృత ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వృద్ధురాలికి పింఛన్ వస్తుందా... పెంచిన పింఛన్ వివరిస్తూ కేసీఆర్ ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రచారంతో పీఏసీఎస్ చైర్మన్ కే ప్రశాంత్, బీ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోకస్‌మన్నూర్‌లో..

ఇచ్చోడ, అక్టోబర్ 28 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కోకస్‌మన్నూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, ఇచ్చోడ ఉప సర్పంచ్ లోక శిరీష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ముండే పాండు, ఎంపీటీసీ గాడ్గె సుభాష్, మాజీ కన్వీనర్ మేరాజ్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ కృష్ణకుమార్, సర్పంచ్ బత్తుల గంగారాం, ఉపసర్పంచ్ రుద్రాక్ష రూమ రమేశ్, నాయకులు, జమిడి సర్పంచ్ సుభాష్ పటేల్, నరాల శ్రీనివాస్, నర్వడే రమేశ్, సాబీర్, మతిన్, ఎంపీటీసీ వెంకటేశ్, దయాకర్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ గంగాధర్, గోపుల వినోద్, గజ్జరాం, సోమన్న, రమణయ్య, షేక్ ముస్తఫా, సర్పంచ్ ఫరీద్, మాజీ ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బద్దం పురుషోత్తం రెడ్డి, అరుగుల గణేశ్, కలీం, భీంరావ్, రాజేశ్వర్, గొనె లక్ష్మి, గణేశ్, మైల మహేశ్, వినయ్, మణికంఠ మైసన్, రబ్బన్ పాల్గొన్నారు.

సొనాల: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యం

నేరడిగొండ, అక్టోబర్ 28 : రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే మరింత అభివృద్ధి సాధ్యమని పార్టీ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, వీడీసీ చైర్మన్ ఎలేటి రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తేజాపూర్, బుద్దికొండ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ విశాల్‌కుమార్, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జహీర్, నాయకులు మహేందర్‌రెడ్డి, జాదవ్ గణేశ్, లచ్చన్న, ప్రతాప్‌సింగ్, మదన్‌సింగ్, సరిచంద్, నారాయణ, కమలాకర్, అడెల్లు, సురేందర్, భూషణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్ మండలంలో..

బజార్‌హత్నూర్, అక్టోబర్ 28 : మండలంలోని వర్తమన్నూర్, పిప్పిరి, ఎల్లయ్యపల్లి, మోహద గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామంలోని వాడవాడల్లో ఎడ్ల బండిపై తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు చట్ల గజ్జయ్య, నానం రమణ, చిల్కూరి భూమయ్య, కొత్త శంకర్, అల్కెగణేశ్ , రమణ, చట్ల ఉత్తమ్, సూది నందు, జ్ఞానేశ్వర్, మహేందర్‌గౌడ్, నారడి మల్లేశ్, మడిగే రమేశ్, తాండ్ర శ్రీనివాస్, యోగి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ : కోకస్‌మన్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గుట్టపక్కతండాలో..

సొనాల, అక్టోబర్ 28 : సొనాల మండలం గుట్టపక్కతండా గ్రామంలో ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తును మరిచిపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రాజేశ్వర్, మహేందర్, ఈశ్వర్, కదం ప్రశాంత్, అల్లకొండ ప్రశాంత్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.